## యూనివర్సిటీల సమస్యలు పరిష్కరించాలి

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 23: తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ యూనివర్సిటీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి డిమాండ్ చేశారు. వర్సిటీల సమస్యలపై ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో శనివారం నిరసన తెలిపారు. ఎస్ఎఫ్ఐ ఓయూ కార్యదర్శి రవినాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓయూలో పెంచిన పీజీ, పీహెచ్‌డీ కోర్సుల ఫీజులను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలన్నారు. ఓయూ భూములను భూ కబ్జాదారుల నుంచి పరిరక్షించి, శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. ఓయూ అభివృద్ధికి రూ.వెయ్యి కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. హాస్టళ్లలో కనీస మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఆంజనేయులు, సాయికిరణ్, శ్రీను, కృష్ణ, రాజు, శ్రీకాంత్, స్వాతి, యాతంత్రీ, సందీప్, యశ్వంత్, హుస్సేన్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.


**IN THE HON'BLE COURT OF THE IV ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM**
**I.A.31/2022 in O.S.1984/2014**

Between:
**Sri Bhogadi Manohar** ...Petitioner/Plaintiff
And
**Smt. Gundu Dhanalakshmi** & others ...Respondents/Defendants

**NOTICE**

To,
**Respondent No.2:**
**Smt. P. Satyavani**, W/o. Jagadish, R/at ACOHO Colony, Subashnagar, Tirumalagiri, Secunderabad.

The respondent No.2, may take Notice that the above petitioner/plaintiff filed a suit for cancellation of various sale deeds alleged to have been executed during the years 1987, 1988 etc. The said petition stands posted to **04-01-2024** for your appearance. Therefore, take notice and appear before the Court in person or through your Advocate in the above-named Court at **10:30 A.M.** on **04-01-2024**, failing which you will be set exparte and petition will be allowed against you.

**D. RAMESH & P. NARASINGA RAO**
Advocates Visakhapatnam
(Andhra Pradesh)

**IN THE HON'BLE COURT OF THE IV ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM**
**I.A.30/2022 in O.S.1984/2014**

Between:
**Sri Bhogadi Manohar** ...Petitioner/Plaintiff
And
**Smt. Gundu Dhanalakshmi** & others ...Respondents/Defendants

**NOTICE**

To,
**Respondent No.2:**
**Smt. P. Satyavani**, W/o. Jagadish, R/at ACOHO Colony, Subashnagar, Tirumalagiri, Secunderabad.

The respondent No.2, may take Notice that the above petitioner/plaintiff filed a suit for cancellation of various sale deeds alleged to have been executed during the years 1987, 1988 etc. The said petition stands posted to **04-01-2024** for your appearance. Therefore, take notice and appear before the Court in person or through your Advocate in the above-named Court at **10:30 A.M.** on **04-01-2024**, failing which you will be set exparte and petition will be allowed against you.

**D. RAMESH & P. NARASINGA RAO**
Advocates Visakhapatnam
(Andhra Pradesh)

**IN THE HON'BLE COURT OF THE IV ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM**
**I.A.29/2022 in O.S.1984/2014**

Between:
**Sri Bhogadi Manohar** ...Petitioner/Plaintiff
And
**Smt. Gundu Dhanalakshmi** & others ...Respondents/Defendants

**NOTICE**

To,
**Respondent No.2:**
**Smt. P. Satyavani**, W/o. Jagadish, R/at ACOHO Colony, Subashnagar, Tirumalagiri, Secunderabad.

The respondent No.2, may take Notice that the above petitioner/plaintiff filed a suit for cancellation of various sale deeds alleged to have been executed during the years 1987, 1988 etc. The said petition stands posted to **04-01-2024** for your appearance. Therefore, take notice and appear before the Court in person or through your Advocate in the above-named Court at **10:30 A.M.** on **04-01-2024**, failing which you will be set exparte and petition will be allowed against you.

**D. RAMESH & P. NARASINGA RAO**
Advocates Visakhapatnam
(Andhra Pradesh)


## బంధం సైదులుకు ఓయూ డాక్టరేట్



ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 23: ఓయూ మేథమేటిక్స్ విభాగంలో బంధం సైదులు డాక్టరేట్ సాధించారు. డాక్టర్ కె.శ్రీరామరెడ్డి పర్యవేక్షణలో 'టాపిక్ కేరెక్టరిస్టిక్స్ ఆఫ్ మాగ్నెటోహైడ్రోడైనమిక్ మైక్రోపోలార్ నానోఫ్లూయిడ్ ఫ్లో టువర్డ్స్ స్ట్రెచింగ్ షీట్ ఇన్ ది ప్రెసెన్స్ ఆఫ్ హీట్ అండ్ మాస్ ట్రాన్స్‌ఫర్' అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి సమర్పించిన పరిశోధనా గ్రంథాన్ని పరిశీలించిన ఓయూ ఎగ్జామినేషన్ బ్రాంచి అధికారులు ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన ఖమ్మం జిల్లా బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామానికి చెందినవారు. తన పరిశోధనా క్రమంలో సైదులు రూపొందించిన పలు పరిశోధనా పత్రాలు వివిధ జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. ఈ సందర్భంగా ఆయనను పలువురు అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు అభినందించారు.

## వివిధ కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 23: ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీసీఏ మొదటి, మూడు, అయిదో సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్, రెండు, నాలుగో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 3వ తేదీ నుంచి, బీఫార్మసీ వన్‌టైం చాన్స్ అన్ని సెమిస్టర్ల పరీక్షలను వచ్చే నెల 17వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.



రెజిమెంటల్‌బజార్‌లోని పాండు రంగా విఠలేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే జి.లాస్యనందిత, తదితరులు



ఆలయం వద్ద మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్.

# ఘనంగా ముక్కోటి ఏకాదశి పూజలు

- ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న భక్తులు
- ఆలయాలకు పోటెత్తిన జనం
- అన్ని ఏర్పాట్లు చేసిన ఆలయ నిర్వాహకులు
- స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు

సికింద్రాబాద్/మారేడ్‌పల్లి/బొల్లారం, డిసెంబర్ 23: సికింద్రాబాద్ పరిధిలోని పలు ఆలయాల్లో శనివారం వైకుంఠ ఏకాదశిని భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకునేందుకు తెల్లవారు జాము నుండే వేంకటేశ్వర స్వామి ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీనివాస్‌నగర్ కాలనీలోని ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం, నామాలగుండు కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆలయ చైర్మన్ నోముల ప్రకాశ్ రావు వేకువ జామునే వైకుంఠ ఏకాదశి పూజలు, ఉత్తర ద్వార దర్శనాన్ని ప్రారంభించారు. పలు కళాశాలలకు, స్కూల్‌లకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన కోలాటం, నృత్యాలు భక్తులను అలరించాయి. స్వామి వారిని కుటుంబసమేతంగా ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ తనయుడు తీగుల్ల రామేశ్వర్‌గౌడ్ దర్శించుకున్నారు. ఈవేడుకల్లో మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత, మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి, స్థానిక డివిజన్ కార్పొరేటర్ సామలహేమ, బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ, నాయకులు బండ చంద్రారెడ్డి, రాచమల్లకృష్ణమూర్తి, కందాడి నాగేశ్‌రెడ్డి, కందినారాయణ, కరాటే రాజు, గరిగపాటి చంద్రశేఖర్‌లు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు బండి లక్ష్మణ్,రాజేశ్, నాగులూరిశ్రీనివాస్‌గౌడ్, సంజయ్, రాంపల్లిసత్యంగౌడ్, నర్సింగ్‌గౌడ్, శ్రీశైలం యాదవ్, రవి, మల్లేశ్, శ్రీనివాస్‌సాగర్, తదితరులు భక్తులకు పలు సేవలు అందించారు. ఆలయాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా బందోబస్తును ఏర్పాటు చేశామని చిలకలగూడ సీఐ సిరికొండ మట్టంరాజు తెలిపారు. రెజిమెంటల్‌బజార్‌లోని పాండు రంగ విఠలేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ఈఓ సత్యనారాయణ నాయుడు ఆధ్వర్యంలో వైకుంఠ ఏకదశి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి. లాస్యనందిత కుటుంబ సభ్యులతో కలిసి ఉత్సవాల్లో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. శివాజీనగర్‌లోని శ్రీ వెంకటేశ్వర పెరుమాళ్ ఆలయంలో పూజలు జరిగాయి. కార్పొరేటర్ కొంతం దీపిక స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ వై. నర్సారెడ్డి, ఈఓ సత్యమూర్తిలు భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాటు చేశారు. ప్రత్యేక ప్రసాద కౌంటర్లు, క్యూ లైన్‌ల ద్వారా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ సామల హేమ తదితరులు




పాండు రంగ విఠలేశ్వర స్వామి ఆలయంలో పూజలో పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ కొంతం దీపిక, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, నాయకులు



స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ తదితరులు




రెజిమెంటల్‌బజార్‌లోని పాండు రంగా విఠలేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేసిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముప్పిడి మధుకర్, ప్రవీణ్ యాదవ్‌లతో పాటు ఆలయ చైర్మన్ రాజాసింగ్



స్వామి వారిని కుటుంబసమేతంగా దర్శించుకున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ తనయుడు రామేశ్వర్‌గౌడ్



బౌద్ధనగర్‌లోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ కంది శైలజ తదితరులు



ఆలయ చైర్మన్ నోముల ప్రకాశ్‌రావును గజమాలతో సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

# ప్రాచీన భారతీయ లిపులను సంరక్షించుకోవాలి

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 23: ప్రాచీన భారతీయ లిపులను సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని సంస్కృత అకాడమీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.నీలకంఠం అన్నారు. ఈ బాధ్యతను నేటి యువతరం తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఉస్మానియా యూనివర్సిటీలోని సంస్కృత అకాడమీలో ప్రాచీన లిపులను నేర్పించేందుకు వారం రోజుల వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ వర్క్‌షాప్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నీలకంఠం హాజరై మాట్లాడారు. దేశంలో తాళపత్ర గ్రంథాలయాల్లో ఉన్న లక్షల కొద్ది తాళపత్రగ్రంథాలు ఇప్పటికీ ముద్రణకు నోచుకోకుండా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రాహ్మీ, గ్రంథ, శారదా, నాగరీ తదితర అనేక ప్రాచీన లిపులు ఎంతో ప్రసిద్ధమైనవని చెప్పారు. దేశ సంప్రదాయ పరిరక్షణలో తాళపత్ర గ్రంథ రక్షణం కూడా ఒక భాగమన్నారు. కర్ణాటక సంస్కృత విశ్వవిద్యాలయం తాళపత్ర గ్రంథ విభాగం హెడ్ ప్రొఫెసర్ రామకృష్ణ భట్ మాట్లాడుతూ.. వేదాలు, స్మృతి గ్రంథాలు, కౌటిల్యుని అర్థశాస్త్రంలో కూడా లిపి శాస్త్రం వైశిష్ట్యం తెలిపారని వివరించారు. తాళపత్ర గ్రంథాలను పరిశోధన చేసి సంస్కృత అకాడమీ ఆధ్వర్యంలో ముద్రించిన సుజనా మానస్ చంద్రిక, సోమవల్లి యోగానందం అనే రెండు గ్రంథాలను ఆవిష్కరించారు. ఓయూ సంస్కృత విభాగం హెడ్ ప్రొఫెసర్ విద్యానంద ఆర్య, ప్రభుత్వ తాళపత్ర గ్రంథాలయం డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ సూర్యప్రకాశ్, డాక్టర్ సంతోష్ జోషి, భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.



సంస్కృత అకాడమీ ముద్రించిన గ్రంథాలను ఆవిష్కరిస్తున్న అతిథులు, నిర్వాహకులు

## నేడు మెట్టుగూడ అయ్యప్ప ఆలయంలో మహా అన్నదానం

అడ్డగుట్ట, డిసెంబర్ 23 : మెట్టుగూడ అయ్యప్ప ఆలయంలో ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు కేపీ రవీంద్రన్, ప్రధాన కార్యదర్శి కేపీఆర్ నాయర్, మీడియా కన్వీనర్ ఆర్.సునీల్‌కుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అయ్యప్ప స్వాములకు, సాధారణ ప్రజలకు, మహిళలకు అందరికీ కలిపి సుమారు 3 వేల మందికి ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని వారు తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలను చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రతిరోజు అయ్యప్పస్వాములు సుమారు 400 మందికి ఆలయం వద్ద భిక్షా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.